# పెద్దలకు మాత్రమే



# సెంటర్ సెన్సేషన్

## మొనగత్తె

**ఎన్.జయంతి**

### హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

ఓ కాగితపు వుండ రివ్వున గాల్లో ఎగిరొచ్చి సుమతి గుండెల్ని తాకింది. వులిక్కిపడి తలెత్తింది సుమతి.

"సారీ మాడమ్ డస్ట్‌బిన్‌లో విసిరెయ్యబోతే... డస్ట్‌బిన్ మీ ప్రక్కనే వుందికదా!" అదో రకమైన నవ్వు.

తప్పంతా ఆమెదే అన్నట్టు చెప్పాడు మాధవరావు.

అది కావాలనే చేసిన పనని అతని కళ్లల్లోని భావమే చెపుతుంది

చివ్వున పొంగొచ్చిన కన్నీళ్ళు మిగతావాళ్లు చూడటం ఇష్టంలేక తలొంచేసుకుంది.

ఆ ఆఫీస్ స్టాఫ్‌కి సుమతిని చూడగానే చప్పున లేలేత కొబ్బరి ముక్క గుర్తొస్తుంది. అక్కడున్న లేడీస్టాఫ్‌లోకెల్లా అందమైంది సుమతి. నూలు చీరలో పొరపాటున వచ్చినా, జరీపోగులా మెరిసిపోతుంటుంది.

అందరూ అంత ప్రత్యేకంగా ఆమెను గమనించటానికి కారణం ఆమె అందమైనది అయితే, మరొకటి సుమతి ఒంటరిది కావటం, భర్త యాక్సిడెంట్‌లో పోయిన ఈ నాలుగేళ్లలో బ్రతుకు కోసం ఉద్యోగంలో చేరి ఇతరులవైపు సూటిగా చూడటం మానేసింది. నలుగురిలో గల గల మాట్లాడే స్వభావం

కాని, అందర్నీ ఆకర్షించాలనే యావ కానీ లేదు.

భుజాల నిండా కొంగు కప్పుకొని నోట్లో నాలుకలేనిదానిలా ఎవరేమన్నా పట్టించుకోక నిశ్శబ్దంగా

తన పనేదోతను చూసుకుంటుంది. ఆమె అలా వుండబట్టే మరికొంచెం దిగజార్చుకున్నారు తమ అభిప్రాయాలను పెళ్లికాని కుర్ర బ్రహ్మచారులు ఆమెను గౌరవిస్తూ దూరంగా తొలగిపోతారు. పెళ్లయిన స్త్రీ ప్రేమించటానికి పనికి రాదనుకుంటారు ప్రియురాలి అన్వేషణలో వున్న కుర్రకారు. కాని పెళ్ళాలున్న పెద్ద మనుషులకు తెలుసు ఏ ఆడది అయినా ఎందుకు పనికి వస్తుందో?

అందరిలోకి కాస్త ముందున్నాడు మాధవరావు. సుమతి అక్కడ చేరిన మొదటిరోజే మనసు గంతేసింది. రానురాను నోటి దురద కూడా ఎక్కువమంది సుమతిపై ప్రేమ, అభిమానం లాంటి భావాలేవ్.

కేవలం సెక్స్ తీర్చుకోవాలనే శారీరకమైన వాంఛ

అతని కళ్ళకు ఆమె ప్రతి చర్యలో హొయలు, కులుకు కన్పించేవి. పెదవి వంపులో మన్మథ విరుపులు కంటి కదలికలో రెచ్చగొట్టే చిలిపిదనం రా రమ్మని పిలిచే ఆహ్వానం. సుమతిని చూడగానే అతని నరాలు జివ్వుమంటాయి. ఆమె ప్రక్కనుండి వెళితే చాలు శరీరం పటుత్వం కోల్పోయి రక్తం వేగంగా గంగవెర్రులెత్తినట్లు పరుగులు తీస్తుంది.

ఆమెను ఒక్కసారైనా పొందాలనే కోరిక అతనిలో రోజు రోజుకి పెరిగిపోసాగింది. అందుకే అడ్డమైన వేషాలు వెయ్యటం, నోరు పారేసుకోవటం చేస్తుంటాడు. కొన్నిసార్లు ఇన్‌డైరెక్టుగా, ఎవరూ లేని టైంలో డైరెక్టుగానే తన కోరిక ఆమె ముందుంచాడు. సుమతి అమాయకంగా తెలీనట్టు ఉండిపోయింది.

మిగతా మగాళ్ల సంగతేమోకాని మాధవరావు సుమతి కంట్లో నలు

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ రెండో పేజీ చదువుతున్నారు.

నయ్యాడు. లంచ్ టైంకి ఇంకా అయిదు నిమిషాలుంది.

"మేడమ్ ఇది కొంచెం టైప్ చేసిస్తారా!" ఏవో కాగితాలతో ఆమె దగ్గరకు వెళ్లాడు.

సుమతి ఆ కాగితాలు అందుకుంది. ఇంకా అతనక్కడే నిలబడటంతో చెప్పింది.

"మీరెళ్లండి టైప్ చేసాక తెచ్చి ఇస్తాను"

అయినా అతను కదల్లేదు.

"ఇందులో కొన్ని రాంగ్‌లున్నాయి. నేను చెప్తుంటా మీరు టైప్ చేయండి" అందరికీ వినిపించేలా అన్నాడు.

సుమతి ఇంకేం అనలేకపోయింది.

పూర్తిగా ఆమె వైపు ఒదిగి నిలబడ్డాడు. అతని వూపిరి వెచ్చగా సుమతి మెడకు తగలసాగింది. జాకెట్టుకి, చీరకట్టుకిమధ్య ఉన్న ఖాళీ భాగాన్ని మోచేత్తో తగిలిస్తున్నాడు. సుమతి ఇబ్బందిగా కదిలింది.

నేలపై జీరాడుతున్న ఆమె చీర కుచ్చిళ్లను షూతో నొక్కిపట్టి—

"రాత్రుళ్ళు ఎలా నిద్రపోతున్నావ్" లోగొంతుతో అడిగాడు.

సుమతి విననట్టే వుండిపోయింది. లంచ్ టైం అవటంతో ఒక్కొక్కరే వెళ్లిపోసాగారు.

"స్వప్రయోగమా! నన్నడిగితే హెల్ప్ చెయ్యకుండా వుంటానా" పచ్చిగా అన్నాడు.

చిరాగ్గా అతనివైపు చూసింది.

"ఏమో కళ్లు ఎర్రగా వుంటేనూ... రాత్రంతా నిద్రలేకుండా బాధపడ్డావనుకున్నా. అయినా సుఖానికి అలవాటుపడ్డ శరీరం వూరుకుంటుందా! వత్తిడులకు తృప్తిపడుతుందా! మొదలుకే వుప్పూకారం తింటమాయే"

సెక్షన్ ఖాళీ అయిపోయింది. సుమతి, మాధవరావు ఇద్దరె మిగిలారు. ఆ ఏకాంతం చూసి మరింత విజృంభించాడు.

"నువ్వేం మొహమాటపడకు. నువ్వు 'వూ' అను మిగతా విషయాలు నేను చూసుకుంటా. ప్రతిరాత్రి స్వర్గం చవి చూపిస్తాను. అఫ్‌కోర్స్ మా ఆవిడ కాన్పుఅయి వచ్చేవరకు ప్రతిరాత్రి... ఆ తరువాత వారానికి ఏ రెండు మూడు సార్లో... ఎండిపోతున్న నీ జీవితంలో తాజాతాజా గులాబీలు పండిస్తాను. ఏమంటావ్?"

"ప్లీజ్... మీరెళ్లిపోండి" ప్రాధేయపూర్వకంగా చెప్పింది.

"అంతగా వగలుపోకు. నీకు నువ్వే తృప్తి పడుతున్నావని నమ్మేంత పాగల్‌గాణ్ణి కాను. నాక్కూడా ఓ ఛాన్స్ ఇవ్వు. నిన్ను చూస్తే నాకు పిచ్చెక్కిపోతోంది."

సుమతి కోపం పంటిక్రింద బిగపట్టింది. ఆమె చెయ్యి తగిలి పేపర్ వెయిట్ కింద పడింది.


'ఇంద' అందిస్తూ చేతివేళ్లు గట్టిగా నొక్కాడు.

ఆమె వైపు మరికొంచెం జరిగాడు. ఆమె తొడ భాగాన్ని మోకాళ్ళతో మెల్లిగా రాయటం మొదలెట్టాడు.

"మీరిక్కన్నుండి వెళతారా లేదా" సుమతి మొహం ఎరుపెక్కింది.

"అచ్ఛా ఓ రెండు వైట్ పేపర్స్ ఇవ్వు వెళ్ళిపోతా"

ఇస్తే పీడ విరగడవుతందని గబుక్కున లేచింది సుమతి షెల్ఫ్‌లో ఉన్న కాగితాలివ్వటానికి. ఆ తొందరలో గమనించలేదు ఆమె చీర చెంగు అతని కాళ్లమధ్య చిక్కుకు పోవటం. ముందుకి తూలింది. ఆ అవకాశం కోసమే ఎదురుచూస్తున్న మాధవరావు ఆ





ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.

మెను వెనకనుండి ఒక చెయ్యి గుండెలమీదుగా, మరోచెయ్యి నడుం కిందుగా పోనిచ్చి ఒడిసి పట్టుకున్నాడు.

“ఛీ! వదలండి” విదుల్చుకోబోయింది.

అందిన చోటల్లా నొక్కి వదిలేసాడు.

“నేను అడిగింది ఆలోచించుకో! లేటయినా సరే పచ్చజెండా వూపు” ఎడం కన్ను సగం ఆర్పి, కసిగా చూస్తూ వెళ్లిపోయాడు.

చాలసేపటివరకు సుమతి ఆ షాక్‌లోంచి బయటకు రాలేదు.

బరువైన టిఫిన్ బాక్స్‌తో, పరితప్త హృదయంతో ఎలాగోలా ఇంటికి చేరుకుంది.

ఆ రాత్రి నిద్రపట్టలేదు సుమతికి.

భర్త లేని స్త్రీలంటే ఎందుకింత చులకన? అసలు వుద్యోగం చేసే ఆడాళ్లంటేనే చిన్న చూపు చూస్తారు.

నగ్నత్వం అర్పించే భార్య వున్నా, ఎదుటి ఆడదానిలో ఇంకేదో వుందని భ్రమచెందటం మగాడి దౌర్భాగ్యమైతే మరోటి ఆమెను పొందాలనుకోవటం.

ఆ రెండు దౌర్భాగ్యాలున్న మగాడే మాధవరావు.

ప్రశాంతంగా వుండే కొలనులో రాయి విసిరినప్పుడు కలిగే కలవరం. తీరాన్ని తాకి విరిగిపోతున్న గుండ్రటి అలల్లా సుమతిలో ఎన్నో ఆలోచనలు.

ఎప్పుడో తెల్లవారుఝామున మాగన్నుగా నిద్రపట్టింది.

* * *

సాయంత్రం ఒంటరిగా బస్‌స్టాప్‌లో సుమతిని చూడగానే, ఏటవాలుగా సూర్యకిరణాలు పడి మిలమిల మెరిసే నీటిగుంటల్లా మాధవరావు కళ్ళు మెరిసాయి.

అతని పెదాలపై అదే వంకర నవ్వు.

“నా విషయం ఏం చేసావ్!” అన్నట్టు కను బొమ్మలెగరేసాడు.

స్కూటర్ ఓ ప్రక్కగా ఆపి బస్‌స్టాప్‌లో ఆమె ప్రక్కనే నిలబడ్డాడు.

“ఈరోజు నీ రూంకి రమ్మంటావా?” అడిగాడు.

మొదటిసారిగా అతని పేరు సంబోధించిందామె.

“మాధవరావుగారు! రాత్రంతా మీరు చెప్పిన విషయం గురించే ఆలోచించాను. నాకు వెనకాముందు ఎవరూ లేరు. ఒంటరిగా బ్రతుకుతున్నాను. నాక్కూడా జీవితంలో అప్పుడప్పుడు తోడు కావాలనిపిస్తుంది. నాకంటూ భర్తా, పిల్లలూ, చిన్న సంసారం వుండాలని కోరుకుంటున్నా.”


ప్రసన్నంగా వింటున్నాడు మాధవరావు.


తనలాంటి హైటూ, వెయిటూ వున్న మగవాడు పిలిస్తే ఏ ఆడది కాదంటుంది. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో అనుకోగానే ఛాతీ వెడల్పయింది.

“మీ కోరిక ఓకే. కాని వుంచుకున్న దానిగానో, వుంపుడుగత్తెగానో వుండటం నాకిష్టంలేదు. నేనంటే మీరు ఇష్టపడుతున్నారు నన్ను పెళ్లి చేసుకోండి. సంఘంలో నాకు సెక్యూరిటీ వుంటుంది.”

గబ గబా మాధవరావు మొహంలో రంగులు మారాయి.

“వచ్చినప్పటినుండి చూస్తున్నాను నాకు హెల్ప్ చెయ్యాలనే తపన కనబడుతోంది మీలో. నా



**తప్పింది**

"మా అమ్మాయి మీ అబ్బాయితో కలిసి తిరిగి పరీక్ష తప్పిందోయ్" అన్నాడు చెన్నయ్య.

"నెల తప్పనందుకు సంతోషించు" అన్నాడు కృష్ణమూర్తి.

—పద్మశ్రీ (మాణిక్యారం)

కూ మీలాంటివారి తోడు అవసరమే. మీ రెండో భార్యగా వుండటం — నాకేం అభ్యంతరం లేదు. చెప్పండి చేసుకుంటారా?"

ఇంతలో ఆమె వెళ్ళే బస్ వచ్చేసింది.

"మీ నిర్ణయం ఏమిటో త్వరగా తెలపండి" చెప్తూ బస్ ఎక్కేసింది సుమతి. మాధవరావు గాలి-తీసిన బెలూన్‌లా అయిపోయాడు.

ఆ మర్నాడు అతన్ని చూసి పలకరింపుగా నవ్వింది సుమతి.

రెస్పాన్స్ ఇవ్వకుండా మొహం తిప్పేసుకున్నాడు. సుమతిని కళ్ళతో కాని, పెదవులతోకాని పలకరించటం చెయ్యలేదు. అసలామె వునికి తెలియనట్టే బుద్ధిగా పనిచేసుకో సాగాడు. అతని ప్రవర్తన ముందే వూహించినట్టుగా సుమతి ఆశ్చర్యపోలేదు. ఆమెకు తెలుసు తనలా చెప్పిన తర్వాత మాధవరావు తిరిగి తనతో మాట్లాడటానికి సాహసించడని—

అవును మరి!

తేరగా దొరుకుతుంటే అనుభవించి ఆనందపడాలనుకుంటారు.

అంతేకాని,

సాంఘికంగా, సామాజికపరంగా ఓ స్త్రీ బాధ్యత తీసుకునే విశాల హృదయం, ఆ ధైర్యం, దమ్మూ ఎంతమందికుంటుంది?

వచ్చేవారం మరో
సెంటర్ సెన్సేషన్ *

